క్లుప్తంగా

సేవలు అభినందనీయం

సూర్యాపేట రూరల్ : ఫార్మసిస్టులు అందించే అమూల్యమైన సేవలకు రోజురోజుకూ డిమాండ్ పెరుగుతుందని, ఫార్మసిస్టుల సేవలు అభినందనీయమని సూర్యాపేట డ్రగ్ ఇన్‌స్పెక్టర్ డాక్టర్ సురేందర్ అన్నారు. మంగళవారం రాయినిగూడెం సమీపంలోని వికాస్ ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన ప్రపంచ ఫార్మసిస్టు దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఫార్మసీ ప్రిన్సిపల్ కేవీఎస్‌రావు, ప్రభుత్వ ఆస్పత్రి ఫార్మాసిస్టు సంధ్య, రాష్ట్ర ఫార్మసీ కళాశాల సంఘం అధ్యక్షులు రామదాస్, కరస్పాండెంట్ సాధినేని శ్రీనివాస్‌రావు, డాక్టర్లు కిషోర్, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాములుకు నివాళి



నివాళులర్పిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యాపేట రూరల్ : ఎర్కారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు బుజ్జిగ శ్రీరాములు (60) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. మంగళవారం శ్రీరాములు మృతదేహాన్ని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ జీడి భిక్షం, సర్పంచ్ చింతలపాటి మౌనిక, గ్రామశాఖ అధ్యక్షుడు ఆవుదొడ్డి ప్రవీణ్, బొడ్డు లింగయ్య, చింతలపాటి మధు, సైదులు, రజిని, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన గ్రంథాలయ చైర్మన్



తిరుమలగిరిలో ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న చంద్రమౌళి

నాగారం : నాగారం మండల గ్రంథాలయ చైర్మన్‌గా నియామకమైన సందర్భంగా మంగళవారం గ్రంథాలయ చైర్మన్ చిల్లర చంద్రమౌళి తిరుమలగిరిలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతుబంధు సమితి మండల కోర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, పాదిల రమేష్, దోమల బాలమల్లు, గుంటకండ్ల ముకుందారెడ్డి, వడ్డే పరశురాములు, ఈదుల కిరణ్‌కుమార్, ఈరేటి అంజయ్య, కూరం వెంకన్న, చిప్పపల్లి రాములు, మల్లేష్, అశోక్, శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి, సుధాకర్, నాగుల్‌మీరా, మురళి, చిరంజీవి, శ్రీను, అనిల్ పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

తుంగతుర్తి : ఈ నెల 29న తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో జరిగే మంత్రి హరీశ్‌రావు సభను జయప్రదం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. మంగళవారం మండల పరిధిలోని బండరామారం, వెలుగుపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో సర్పంచ్ మామిడి వెంకన్న, ఎంపీటీసీ కవిత, మల్లేపాక రాములు, రమేష్, ఉప్పలయ్య, సైదులు, యాదగిరి, భాస్కర్, వీరయ్య, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బందికి వైద్యపరీక్షలు

తిరుమలగిరి : స్వచ్ఛ భారత్ దివస్, స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం పారిశుద్ధ్య సిబ్బందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ మాట్లాడారు. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్.రఘునందన్‌రెడ్డి, వైద్యాధికారిని వందన, బిచ్చు నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

శోభాయాత్రను ప్రశాంతంగా జరుపుకోవాలి



భానుపురి : ఆర్‌కే గార్డెన్స్ కాలనీలో అన్నదానం చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి



సూర్యాపేట : మున్సిపల్ కార్యాలయంలో మట్టి గణేశుని వద్ద పూజలు చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి



తిరుమలగిరిలో పూజల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు



పెన్‌పహాడ్‌లో అన్నదానం ప్రారంభిస్తున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్‌రావు



తుంగతుర్తిలో వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న మహిళా భక్తులు

భానుపురి : గణేశ్ ఉత్సవ కమిటీలు నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్‌కే గార్డెన్స్ కాలనీలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నిర్వాహకులు రణదీప్ రెడ్డి, యాతం సంతోష్‌రెడ్డి, రాపర్తి శ్రవణ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, సూర్యాపేట ఎంపీపీ రవీందర్‌రెడ్డి, కక్కిరేణి నాగయ్య, బైరు దుర్గయ్యగౌడ్, రాపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విజయాకాలనీలో..

వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని 18వ వార్డు విజయాకాలనీలో ఏర్పాటు చేసిన గణేశుని వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మలోతు కమలచంద్రు, సుంకరి రమేష్, మేకపోతుల శ్రీకాంత్‌గౌడ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానంలోనూ ఆదర్శం..

సూర్యాపేట : అన్నదానంలోనూ సూర్యాపేట మున్సిపాలిటీ ఆదర్శంగా నిలిచిందని మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి గణేశుడి విగ్రహం వద్ద మంగళవారం నిర్వహించిన పూజల్లో పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణశ్రీనివాస్ ఆధ్వర్యంలో స్టీల్ పాత్రలతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.రామానుజుల రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

విద్యానగర్‌లో అన్నదానం..

గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్, వాసవి కాలనీ, మోడల్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు, 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్, రాచకొండ శ్రీనివాస్, వాంకుడోతు వెంకన్న, యామా ప్రభాకర్, మధు, రమేష్, వీరబాబు, చంద్రమోహన్, విశాల్, రామాచారి, నవీన్, సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : గ్రామాల్లో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు మంళవారం వైభవంగా కొనసాగాయి. ఈ సందర్భంగా గణేశుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మామిళ్లమడవ గ్రామంలో నాగవెల్లి యువసేన ఆధ్వర్యంలో, కుక్కడంలో ఆదర్శయూత్ ఆధ్వర్యంలో, రెడ్డిగూడెం గ్రామంలో ఎస్‌ఐ ఏ.రవిందర్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు గుండాల లింగయ్య, కిరణ్, మండల గ్రంథాయ కమిటీ చెర్మన్ శ్రీనివాస్, బీఆర్‌ఎస్వీ మండల యువజన నాయకుడు మల్లు ఉపేందర్‌రెడ్డి, నాగవెల్లి యాకేష్, అనిల్, రాజేష్, సంతోష్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామాల్లో వినాయక మండపాల వద్ద మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెలిశాలలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

నాగారం : ఫణిగిరి గ్రామంలో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పస్తాలలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తీగుళ్ల యాదగిరి, కళ్యాణి, తీగుళ్ల శ్రీనివాస్, అనురాధ, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నాగారం : గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల వద్ద రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్, కాంగ్రెస్‌పార్టీ నాయకుడు మందుల సామేలు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలో నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సన్నాయిల సైదులు, పేరాల సైదులు, సన్నాయిల పుల్లయ్య, పేరూరి వెంకటేష్, శెనగాని రాంబాబు, సయ్యద్, వెంకన్న, సైదులు, ఒగ్గు రవి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అర్వపల్లి : కుంచమర్తిలో మంగళవారం గణేశ్ మండపం వద్ద అన్నదాతలు పానగంటి జాని-సుహాసిని, వరికల్లు సాగర్-రేణుక, యాదగిరిల ఆధ్వర్యంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నదానం చేశారు. జాజిరెడ్డిగూడెంలో గణేశ్ మండపం వద్ద దాత బోయపల్లి వీరసోములు-ధనమ్మ దంపతులు అన్నదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో లింగరాజు, పరమేష్, వీరస్వామి, సైదులు, ప్రవీన్, శ్రీను, నోముల నరేష్, నజీర్, ఉదయ్, లింగరాజు, మహేష్, వేణు, కిరణ్, లోకేష్, భద్రి, రిక్షిత్, నర్సయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలోని వెంపటి రోడ్డులో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద మంగళవారం భక్తులు పత్యేక పూజలు నిర్వహించారు.

నూతనకల్ : మండల పరిధిలోని గ్రామాల్లో మంగళవారం మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

పెన్‌పహాడ్ : ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. అన్నారం బ్రిడ్జి గ్రామంలో స్వయం కృషి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పోకల రాములు, పోకల వెంకటేశ్వర్లు, సుందరి రామారావు, నన్నెపంగి సైదులు, తండ ఎల్లయ్య, బొలిశెట్టి పిచ్చయ్య, యగ్గడి రాంప్రసాద్, నిర్వాహకులు యగ్గడి మధువర్మ, తండ సురేష్, శ్రవణ్ పాల్గొన్నారు.



అర్వపల్లి : కుంచమర్తిలో అన్నదానం..



నూతనకల్‌లో పూజలు చేస్తున్న భక్తులు



నాగారంలో వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న మందుల సామేలు, తదితరులు



భానుపురి : 18వ వార్డు విజయాకాలనీలో..



సూర్యాపేట : విద్యానగర్‌లో..



మద్దిరాల : మామిళ్లమడవలో అన్నదానం..

మంత్రుల పర్యటన ఏర్పాట్ల పరిశీలన



జాజిరెడ్డిగూడెం కల్యాణమండపంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కిషోర్‌కుమార్



తుంగతుర్తిలో సభా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

అర్వపల్లి : ఈనెల 29న మంత్రులు హరీశ్‌రావు, జగదీష్‌రెడ్డిలు జాజిరెడ్డిగూడెం, అర్వపల్లిలలో పర్యటించనుండటంతో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ మంగళవారం ఏర్పాట్లను పరిశీలించారు. అర్వపల్లి దేవాలయాన్ని మంత్రులు సందర్శించనుండటంతో ఆలయాన్ని పరిశీలించి తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే జాజిరెడ్డిగూడెంలో కల్యాణ మండపాన్ని, వ్యవసాయ సబ్‌మార్కెట్ ఎదుట ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, దేవస్థానం చైర్మన్ చిల్లంచెర్ల విద్యాసాగర్, సర్పంచ్‌లు బైరబోయిన సునీతారామలింగయ్య, కుంభం ఉషారాణినాగరాజు, జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్, కడారి నరేష్, ఎల్.రవీందర్‌నాయక్, మెండె సురేష్, పులిచెర్ల ప్రభు, కొప్పుల సోమిరెడ్డి, పున్న హరిప్రసాద్, కోటమర్తి మల్లయ్య, నాగరాజు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలో ఈ నెల 29న మంత్రులు హరీశ్‌రావు, జగదీష్‌రెడ్డిలు పాల్గొనే బహిరంగ సభ ఏర్పాట్లను మంగళవారం ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ పరిశీలించారు. సభ ఏర్పాట్లను త్వరతిగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిని పరిశీలించారు. ఈ కార్యక్రమలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని రాములుగౌడ్, పులుసు యాదగిరి పాల్గొన్నారు.

సూర్యాపేట మెడికల్ కాలేజీలో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ



సూర్యాపేట : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, మున్సిపల్ చైర్‌పర్సన్

సూర్యాపేట : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట మెడికల్ కాలేజీలో విద్యార్థులతో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమళ్ల అన్నపూర్ణ, కమిషనర్ రామానుజుల రెడ్డి మంగళవారం స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. వేస్ట్ టు వండర్ కాంపిటీషన్‌లో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ శారదా దేవి, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, కౌన్సిలర్ నీల లింగ నాయక్, కాలేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : తిమ్మాపురం గ్రామంలో మంగళవారం స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పరిసరాల పరిశుభ్రత, డ్రై డే తదితర విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్‌రెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ జి.వాణి, హెల్త్ అసిస్టెంట్ దుర్గమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ లింగయ్య, ఏఎన్‌ఎంలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

తిరుమలగిరి : ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తిరుమలగిరి వైద్యాధికారిని మల్లెల వందన కోరారు. మున్సిపల్ పరిధిలోని మాలిపురంలో డెంగీ కేసు నిర్ధారణ అయిన సందర్భంగా మంగళవారం ఆ గ్రామంలో వైద్యసిబ్బంది ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, ఖదీర్ పాల్గొన్నారు.

నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు

మద్దిరాల : నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలుమల్ల అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీ బస్సు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తుల కుటుంబాలను ఆదుకోవాలని కాంగ్రెస్ నాయకుడు యుగేందర్ డిమాండ్ చేస్తే పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు పాక అమృతమల్లు, కసనబోయిన లింగయ్య, మామునూరి ఉపేందర్, పులిగిల్ల లింగయ్య, రవి, చెన్ను నాయక్, సాయి, ఎల్లేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

యుగేందర్‌ను అరెస్టు చేయడం అప్రజాస్వామికం

నూతనకల్ : కాంగ్రెస్ నాయకుడు, అడ్వకేట్ యుగేందర్‌ను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. అడ్డగూడూరు మండలం బొడ్డుగూడెం వద్ద ఇటీవల ఆర్టీసీ బస్సు బోల్తా పడి ఇద్దరు మృతి చెందగా బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరితే యుగేందర్‌పై అక్రమంగా కేసులు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో కళ్లెం కృష్ణారెడ్డి, జటంగి గణేష్, బొడ్డుపల్లి అంజయ్య, కేశవచారి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు, అరెస్టులను ఖండించాలి

నూతనకల్ : ప్రభుత్వ పథకాల కోసం ఆందోళన నిర్వహించిన వారిపై పోలీసులు అక్రమంగా పెట్టిన కేసులు, అరెస్టులను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. దళితబంధు, గృహలక్ష్మి, గొర్రెల మంజూరు, బీసీబంధు పథకాల్లో అర్హులను విస్మరిస్తున్నారని తెలిపారు. న్యాయం చేయాలని ధర్నా నిర్వహించిన నిజమైన అర్హులపై కేసులు నమోదు చేసి బెదిరిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సైదులు, దేసోజు మధు, సామ నర్సిరెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

తుంగతుర్తి : రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి లాంటి పథకాలను అందించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబు డిమాండ్ చేశారు. అధికార పార్టీకి చెందిన వారికే సంక్షేమ పథకాలు ఇవ్వడాన్ని నిరసిస్తూ మంగళవారం వెలుగుపల్లిలో జాతీయ రహదారిపై చేపట్టిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. దళితబంధు, బీసీబంధు పథకాలను కేవలం బీఆర్‌ఎస్ కార్యకర్తలకు ఇస్తూ అర్హులను విస్మరిస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌పై తిరుగుబాటు మొదలైందని, ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్ అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి శ్రీహరి, మాజీ ఎంపీటీసీ రెడ్డిమల్ల సృజన, మర్యాద రవి, దయ్యాల సందీప్, చింతకింది సునీత, ఐలమ్మ, ముత్యాల జయమ్మ, సర్గం కలమ్మ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందించాలని కోరుతూ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పశువైద్యశాల ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. లింగంపల్లిలో రెండో విడత గొర్రెల పంపిణీ కోసం 114మంది లబ్ధిదారుల నుంచి డీడీలు సేకరించి కేవలం 89మందికి మాత్రమే గొర్రెలను పంపిణీ చేశారని అన్నారు. బీఆర్‌ఎస్‌లో చేరితేనే పథకాలు వర్తింపజేస్తామని అధికార పార్టీ నాయకులు మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు ఉప్పుల పాపయ్య యాదవ్, బొడ్డుపల్లి అంజయ్య, జటంగి గణేష్, ఇమ్మారెడ్డి మహేష్‌రెడ్డి, మురళీ, రమేష్, బిగ్‌బాస్, లచ్చయ్య పాల్గొన్నారు.



తుంగతుర్తి : ధర్నా చేస్తున్న గ్రామస్తులు



నూతనకల్‌లో కాంగ్రెస్ నాయకులు..

తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మకు ఘన నివాళి



సూర్యాపేట క్రైం : ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ రాజేంద్రప్రసాద్



తిరుమలగిరి : మున్సిపల్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



అర్వపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ మన్నె రేణుక



తుంగతుర్తిలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

సూర్యాపేట క్రైం : ఐలమ్మ జయంతి వేడుకలను జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐలమ్మకు నివాళులర్పించిన వారిలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రాజేష్, పట్టణ సీఐ రాజశేఖర్, ఆర్‌ఐ నారాయణరాజు, ఆర్‌ఎస్‌ఐ, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

భానుపురి : నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శమని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అక్కనపల్లి జానయ్య అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కక్కిరేణి శ్రీనివాస్, అబ్దుల్ రహీం, కుమ్మరికుంట్ల వేణు, కుందామల్ల శేఖర్, రావుల రాంబాబు, నాగుల వాసు, అన్నమయ్య రాము, ఆలేటి మాణిక్యం, పందిరి వెంకన్న, రుద్రంగి రవి, నరేందర్ నాయుడు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, కౌన్సిలర్లు పత్తెపురం సరిత, గిలకత్తుల ప్రియలతారాము గౌడ్, ప్రభుత్వ వైద్యాధికారి వందన, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, సిబ్బంది ఖదీర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రైతాంగ సాయుధపోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల గ్రంథాలయ అధ్యక్షుడు పందిరి యుగంధర్, రాచకొండ సురేష్, ఏపీఓ ఉపేందర్, సిబ్బంది నర్సింహరాజు, నవీన్, యాదమ్మ, దీపిక, సుధీర్‌రెడ్డి, సంతోష, విజయ, సీసీ నగేష్, నవీన్, వెంకన్న, పుష్ప, ఉప్పలమ్మ, గౌస్, ఈశ్వర్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

వై జంక్షన్‌లో..

అర్వపల్లి వైజంక్షన్‌లో చాకలి ఐలమ్మ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు లింగంపల్లి విజయ్‌కుమార్, ఎంసీపీఐయూ డివిజన్ ఇన్‌చార్జ్ ఈదురు వీరపాపయ్య, న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు బొడ్డు శంకర్, సత్యనారాయణ, సత్తయ్య, ప్రవీన్, ఉపేందర్, లింగరాజు, మధూకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గుండగాని రాములు, గోపగాని రమేష్, ఉప్పుల నాగమల్లు, శ్యాంసుందర్, వంశీ, శ్రీనివాస్, భిక్షం, సూరయ్య, ప్రసన్న, రవికుమార్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బతుకమ్మలతో ఆశా కార్యకర్తల నిరసన

పెన్‌పహాడ్ :తమ సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట మంగళవారం ఆశా కార్యకర్తలు బతుకమ్మలతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తల సంఘం మండల అధ్యక్షురాలు గోవర్ధనమ్మ, నాగమణి, కవిత, సబిత, వెంకటరమణ పాల్గొన్నారు.

4న గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మకూర్ (ఎస్) : అక్టోబర్ 4న సూర్యాపేటలోని పబ్లిక్ క్లబ్‌లో జరిగే గౌడ ఆత్మీయ సమ్మేళనం సభను విజయవంతం చేయాలని గౌడ జనహక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కారింగుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సభను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిక్కి బుచ్చయ్యగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు సోమన్న, శిగ జానయ్య, సంయుక్త కార్యదర్శి తాడూరి సైదులు, జిల్లా కార్యదర్శి జలగం మల్లేష్, మండల అధ్యక్షుడు గునగంటి భిక్షంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్కావెంజర్లను నియమించాలని వినతి

ఆత్మకూర్ (ఎస్) : మండలంలోని ప్రభుత్వ పాఠశాల్లో స్కావెంజర్లను నియమించాలని కోరుతూ మహిళా జెండర్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్, ఎంపీడీఓలకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. స్కావెంజర్లు లేకపోవడంతో ఆయా పాఠశాల్లోని మూత్రశాలలు, పాఠశాల ఆవరణ అపరిశుభ్రంగా ఉంటున్నాయని అన్నారు. కార్యక్రమంలో వత్సవాయి లలిత, పి.సైదమ్మ, ఎం.లక్ష్మమ్మ, సంధ్య పాల్గొన్నారు.

రైతులకు దూడల పంపిణీ

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో పది మంది రైతులకు పోతన గోశాల ఆధ్వర్యంలో మంగళవారం కోడె దూడలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ మాట్లాడారు. దేశానికి, రాష్ట్రానికి రైతు వెన్నుముఖ లాంటి వాడని అన్నారు. రైతులు పశుసంపద పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోజా, శ్రీధర్, సర్పంచ్ రవీందర్, గోశాల ప్రతినిధులు దేవేందర్‌నాయక్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

సూర్యాపేటటౌన్ : విద్యార్థులు లక్ష్య సాధనకు కావాల్సిన మార్గాలను ఎంచుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు అంబటిపూడి సమీర్‌కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటేషులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలి

తుంగతుర్తి : ప్రతి విద్యార్థి సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలని చైతన్య సారధి ట్రస్ట్ చైర్మన్ పూర్ణచందర్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో కంప్యూటర్ విద్యను పర్యవేక్షించి మాట్లాడారు. అనంతరం కంప్యూటర్ విద్యలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య సారధి ట్రస్ట్ సభ్యులు బాలమోహన్, హెచ్‌ఎం యాకయ్య, భాస్కర్, సహదేవ్, హరికిషన్, రవీందర్, కృష్ణవేణి, రాజన్న, హరిత, నవీన్, ప్రసాద్, శ్రీనివాస్, లావణ్య పాల్గొన్నారు.

నోట్‌పుస్తకాల పంపిణీ

మద్దిరాల : మండల పరిధిలోని చిన్ననెమిల ప్రభుత్వ పాఠశాలలో తెలు గు, హిందీ, ఇంగ్లిష్ నోట్ పుస్తకాలను ఇంగ్లిష్ ఉపాధ్యాయురాలు ఎస్‌డీ.హస్రున్, గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు ఉపేందర్‌రెడ్డిలు మంగళవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శివయ్య, శ్రీనివాస్, ఉపాధ్యాయులు యాకయ్య, సాల్మన్, ప్రదీప్‌కుమార్, ఉపేందర్, మధు, అవిలయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

29న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా



మాట్లాడుతున్న జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి

పెన్‌పహాడ్ : అర్హులైన వారందరికీ గొర్రెలు పంపిణీ చేయాలని ఈ నెల 29న నిర్వహించే చలో కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలని జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అనాజిపురం, సింగారెడ్డిపాలెం, మాచారం, లింగాల, దూపహాడ్ గ్రామాల్లో లబ్ధిదారులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీ ప్రారంభిస్తామని డీడీలు కట్టించుకొని నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పంపిణీ చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్న మల్లయ్య, పేర్ల లింగయ్య, దేవయ్య, నాగరాజు, జడ వీరయ్య, దూబని లింగయ్య, చౌడమ్మ, సంజీవరావు, సైదులు, వెంకన్న, జాను, మల్లేష్, మల్లమ్మ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

పెన్‌పహాడ్ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 28 నుంచి నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం లింగాల, భక్తాళాపురం, దూపహాడ్, చెట్లముకుందాపురం, చీదెళ్ల, గాజులమల్కాపురం, ధర్మాపురం గ్రామాల్లో మధ్యాహ్న భోజన కార్మికులను కలిసి వారి సమస్యలు తెలుసుకొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు వెంకటమ్మ, ధనలక్ష్మి, రంగమ్మ, సునీత, మనెమ్మ, పద్మ, మానస, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.